శ్రీ రస్తు

శ్రీ నాథకవివిరచిత

వీధినాటకము

శృంగారపద్యములు

చెన్న పురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

All Rights Reserved]

[*Price* 2½ n.p.

Rs 1 - 0

పద్యకావ్యములు

		ప్రతి 1-కి రూ.	న.
అచ్చతెనుఁగురామాయణము	...	2	50
అనిరుద్ధచరిత్రము, అబ్బయామాత్యునిది	...	1	00
అనుభవసారము, పాలకుఱికి సోమనాథ ప్రణీతము	...	1	00
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	50
ఆంజనేయదండకము, వానుమద్దండకము	...	0	25
ఆన్యవాదకోలాహలము, ద్విపద, లఘుటీక	...	0	75
ఆంధ్రమహాభారతము:—			
ఆదిపర్వము, పెద్దచ్చు	...		అచ్చు
„ టీక (పాతది)	...	8	00
ఆదిపంచకము	...	13	00
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...	9	00
శాంతిసప్తకము	...	8	50
ఆది సభాపర్వములు గలసంపుటము	...	5	00
ఆరణ్యపర్వము	...	5	00
విరాటోద్యోగపర్వములు	...	5	00
భీష్మద్రోణపర్వములు	...	5	00
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	5	00
శాంతిపర్వము	...	5	00
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహా ప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	5	00
ఆనందరంగరాట్ఛందము	...	1	50
ఆంధ్రనామసంగ్రహము, మూలము	...	0	25
„ టీకతో	...	0	75
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో	...	0	50
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు (నిఘంటుత్రయము) శాలికి	...	2	00

శ్రీ రస్తు.

శ్రీనాథకవి విరచిత

వీధినాటకము

శృంగారపద్యములు.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే

ప్రకటితము.

1924

All Rights Reserved.

PRINTED
AT THE 'VAVILLA' PRESS,
MADRAS—1924.

శ్రీ రస్తు.

వీధినాటకము.

శృంగారపద్యములు.

సీ. దీనారటంకాలఁ దీర్థమాడించితి
దక్షిణాధీశు ముత్యాలశాల
పలుకుతోడ్తె తాంధ్రభాషామహాకావ్య
నైషధగ్రంథసందర్భమునకుఁ
బగులఁ గొట్టించి తుద్భటవివాదప్రౌఢి
గౌడడిండిమభట్టుకంచుఢక్కఁ
జంద్రశేఖరక్రియాశక్తి రాయలయొద్దఁ
బాదుకొల్పితి సార్వభౌమబిరుద

తే. మెటుల మెప్పించెదో నన్ను నింకమీఁద
రావు సింగమహీపాలు ధీవిశాలు
నిండుకొలువున నెలకొనియుండి నీవు
సరససద్గుణనికురుంబ ! శారదాంబ!. 1

శా.అక్షయ్యం బగు సాంపరాయని తెలుంగాధీశ ! కస్తూరికా
భిక్షాదానముసేయు రా సుకవిరాడ్బృందారకశ్రేణికిఁ
దాక్షారామచలుక్యభీమవరగంధర్వాప్సరోభామినీ
వక్షోజద్వయకుంభికుంభములపై వాసించుఁ దద్వాసనల్. 2

శా. ధాటీస్ఫోటకరత్నఘట్టనమిళద్భాస్విష్ఠకళ్యాణఘం
టాటంకారవిలుంఠలుంఠితమహోన్నత్తాహితక్ష్మోణిభృ
త్కోటీరాంకితకుంభినీధరసముత్కూటావిరూఢాటక
ర్ణాటాంధ్రాధిప! సాంపరాయని తెలుంగా! నీకు బ్రహ్మోయువో.

ఉ. కందుకకేళి సల్పెడు ప్రకారమునం (ఘనవేషణ) క్రియా
తాండవకేళి సల్పెడువిధంబునఁ బౌమరభామ లేఁతయీ
రెండఁ బ్రభాతవేళ రచియించెను మాటికిఁ గంఠహారముల్
కుండలముల్కురుల్క దలగోమయపిండములింటిముందటన్.

చ. గురుతమమాప్రియోక్తులనుఁ గ్రొమ్మడియన్నిటలాలకంబులు
న్నొరిపెపుమాటలున్నగపుముద్దుమొగంబునుఁగల్గుఁగానియీ
సురుచిరమైనమాటలను సూత్మ్యవిభీషణభాషణంబులున్
బరువడితో విభుంగవయుభావముఁబుట్టదు విప్రభామకున్.

చ. గురుతరసుందరాననము కోమలికంబులు ముద్దుమాటలున్
అఱపు లతిప్రసంగములు నప్పట నప్పట మేలమాట లిం
తరితకళానిధానములుఁ దాడనవీడనభాషణంబులున్
బరువడినొందనేర్పుప్రియభామలుగల్గు నరేంద్రభామకున్.

చ. పురుషుఁడు గూడువేళఁ బెడబుద్దులు సుద్దులుకానిచేఁతలున్
సరగున మేనికంపు చెడుచందపురూపము నేహ్యవస్త్రముల్
బరఁగునిరంతరంబు నెడఁబాయనిసౌఖ్యము లేనిప్రేమముల్
విరహపుఁజూడ్కిలుమ్మలికవీసము బుల్లులువైశ్యభామకున్.

మ. వరగంభీరమనోరథంబులు గుణాభావప్రవీణత్వముల్
అరవిందాస్య సుగంధగంధ పటువేణ్యత్వంతసౌందర్యము
ద్ధురతంద్రాణవివేకసంపదయు మాధుర్యాదిగాంభీర్యముల్
దరుణీరత్నము శూద్రభామగుణము ల్తథ్యంబెవర్ణింపఁగన్.8

సీ. హరినీలములకప్పు లణఁగించు నునుఁగొప్పు
విడఁబువ్వదండ తా వీడఁ బాఱు

కోటిచందురుడాలు గోటుసేయఁగఁ జాలు
మొగముకుంకుమచుక్క సొగసు గుల్క
నలజక్కవలజక్కు లణఁగఁ ద్రొక్కఁగ నిక్కు
పాలిండ్లపై నాఁచు పైఁట జాఱి
నిసుకదిన్నెలమెట్టు పసిఁడిచెంపలఁగొట్టు
పిఱుఁదుపై మొలనూలు బెళుకుఁదేర
తే జిగురుకెమ్మోవి బగడంపు బిగియు మెఱియ
మూట లాడఁగఁ గనుదోయి తేట లమర
జెమట లూరంగ సింహద్రి జేర వచ్చె
భోగగుణధాము యాంధ్రనిధోగిభాము. 9

క. బంగారువంటిమేనును, శృంగారములొల్లుకుల్లుచిక్కనిచన్నుల్
బంగారపుఁజెఱిచీరలు, చెంగటిచూపులునిధోగిచేడెలకొప్పున్.

శా. రాపాడం గల గుబ్బచన్నుఁగవతో రాకేందుబింబంబుపైఁ
దూపేయంగలముద్దునెమ్మొగముతోఁదోరంపుమైచాయతోఁ
జూపుల్ ముద్దుల బాలసంఘములతో సొంపారు లేనవ్వుతో
వేపార్యంగన వచ్చెఁ గాసెబిగితో వేణీధరచ్ఛాయతోన్.

సీ. విడినకొప్పున జాజివిరు లొప్పఁగా రాల
జిట్టి కుంకుమచుక్కబొట్టు చెదర
జక్కఁగా బటువారు సందెడుకుచ్చెళ్లు
చెలఁగుమెట్టియలపైఁ జిందులాడఁ
గొడమగుబ్బలఁ బైఁటకొంగు సయ్యన జాఱి
ముక్కున త్రొక్కవింత ముద్దు గుల్క
మొలగంట లిమ్ముగ మ్రోఁతతో రంజిల్లఁ
గనకంపుటందియల్ ఘల్లు రనఁగఁ
తే బొసఁగఁ గప్రంపుపీడెముల్ పొందుపఱిచి
యనుఁగుఁజేడెలతో ముచ్చటాడికొనుచు

నలరుసింహాద్రిపై కెక్కి హర్షమునను
వచ్చెఁ గలకంఠి వేపారిమచ్చికంటి. 12

సీ. పలుతెఱంగులరంగు పద్మరాగలపీఠె
చకచకప్రభల సాఁతొక్కరింప
సొంపుతో రవచెక్కడంపుముంగరచాయ
పవడంపు మోవిపైఁ బరిఢవిల్ల
విరిసి యోసరిలి క్రిక్కిఱిసినచనుదోయి
బిగువున నెఱత్రాక పిక్కటిల్ల
నొసపరి యెయ్యారిముసుఁగులో నెఱివేణి
కొమరాలిమూఁపున గునిసియాడ

తే. విరులతావియు నెమ్మేనివెనుకచ్చు
పెళపెళక్కనుచిఱుఁదొడల్ బెళుకునడుము
వలుఁదపిఱుఁదులు కలికిచూపులబెడంగు
లొలయఁ గన్గొంటి వేపారికలువకంటి. 13

ఉ. వీసపుముక్కునత్తు నరవీసపుమంగళసూత్ర మమ్మినఁ
గాసునురానికమ్మ లరకాసునుగానివి పచ్చపూసలుఁ
మాసినచీరఁ గట్టి యపమాన మెసంగఁగ నేఁడురాఁగ నా
కాసలనాటివారికనకాంగిని జూచితి నీళ్లరేవునన్. 14

సీ. ఒకచెంప కోరగా నొనఁగూర్చి దిద్దిన
తుఱుమునునుండి క్రొవ్విరులు రాల
రాత్రి నిద్దుర లేని యాత్రప్రయాణంపు
బడలిక నడుగులు తడఁబడంగ
వింతవారలఁ జూచి వెస నవ్వునెడఁ గప్పు
గలదంతములకాంతి వెలికిఁ బాఱఁ
జిడిముడినడచుటఁ జెలరేఁగి గుబ్బల
పైఁ దాకి యొక్కింత పైఁట జాఱ

తే. చెమటచేఁ దిరునామంబు చెమ్మగిల్ల
హాళి డాచేత ఖిడియంబుఁ గీలుకొల్పి
రంగపురిరాజవీథిఁ గానంగనయ్యె
నాదుమదిఁ గోరెఁ గూర వైష్ణవవధూటి. [బు

క. రంభాస్తంభములూరువు, లంభోరుహానిభములతులతనుశరం
జృంభాసురారిమదగజ, కుంభములీనంచివారికోడలికుచముల్.

సీ. నీఁగాళ్లఁ జీరాడు మేలైనకుచ్చెళ్లఁ
దీరున మడిచీరఁ దీర్చి కట్టి
బిగువుగుబ్బలమీఁద నిగనిగ ల్లల్లుకొత్తు
నోరపయ్యెదకొంగు జాఱి వైచి
పలవుల కొకవింత గలుగఁగా గొప్పలౌ
కురులు నున్నఁగ దువ్వి కొప్పు వెట్టి
నెలవంకనామంబు సలలితంబుగ నుంచి
తిరుచూర్ణ మామీఁదఁ దీర్పుఁ జేసి

తే. యోరచూపుల విటులఁ దా నూరడించి
గిల్కుమెట్టెల రవరవ ల్గుల్కురింపఁ
జికిలిచేసిన తామ్రంపుఁజెంబుఁ బూని
వీథి నేతెంచె నాతానివెలఁది యొకతె. 17

క. పూజారివారికోడలు
తాఁ జూఱఁగ బిందె జాతి దబ్బునఁ బడియెన్
మైజాఱుకొంగు దడిసిన
బాజారే తిరిగి చూచి పక్కున నవ్వెన్. 18

క. అద్దిర కులుకులు బెళుకులు
నిద్దంపుమెఱుంగుఁదొడలనీటులు గంటే
దిద్దుకొని యేలవచ్చును
ముద్దియ యీనంబిపడుచు ముచ్చట దీఱన్. 19

ఉ. వాసన గల్గుమేను నిడువాలుకనుంగవ సన్నృదూక్తులుల్
గేసరిమధ్యమున్నునుజకీర్తితమై చెలువారుపాదవి
న్యాసముఁ గల్గినట్టియెలనాఁగను బోగముదానిఁ జేయ కా
దాసరిదానిఁ జేసినవిధాతను నేమనవచ్చు నీశ్వరా!. 20

ఉ. చీరయుముక్కుముంగరయుఁ జెంపలగంధముఁజుక్కబొట్టుమం
జీరఝణంఝణారవముఁ జేతుల కంకణనిక్వణంబు నొ
య్యారపుజాఱుకొప్పును గయాళితనంబునుగాని లోన శృం
గార మొకింత లే దనుటఁగంటిని నీపురివారకాంతలన్.

ఉ. బంగరులింగమూ ర్తియలపయ్యెదమధ్యనటింపుచుండఁగాఁ
జెంగులు జాఱ మే ల్వలువచీరయు వీడ మదీప్తిబంబు లు
ప్పొంగఁగ వామహా స్తమునఁబొల్పగునీవినిఁబట్టివేడ్కతోఁ
జంగునఁగోడదాఁటునగసా లెశిరోమణిఁజూచి తే సఖా!. 22

ఉ. తల్లియుఁ గొండపల్లి నొకతామరగండికి నీళ్ల కేఁగఁగాఁ
దెల్లనిచీరకొంగు నెగఁదీసుక నవ్వుచు నీళ్లు ముంచఁగాఁ
గొల్లలలింగకాయగడుగోమునఁబయ్యెద నాట్యమాడఁగాఁ
జల్లనిమూట లాడునగసా లెశిరోమణిఁ జూచి తే సఖా!. 23

క. అగసాలిది కాఁబోలును
సొగసై నమిటూరి యోరచూపులతోడ
జగమెల్లను వలపించుచు
మగటిమితో వచ్చెఁ బురముమార్గము వెంట. 24

సీ. పొలుపొందఁగ విభూతిబొట్టు నెన్నొసలిపైఁ
దళుకొత్తఁ జెమట కుత్తలపడంగ
సొగసుగాఁ బూదండ జోఁపిన కీల్గొప్పు
జాఱఁగా నొకచేత సరుదుకొనుచు
బిగిచన్నుఁగవమీఁద బిసుసుపయ్యెదచెంగు
దిగజాఱి శివసూత్ర మగపడంగ

ముక్కున హారుమంజిముత్యాలముంగర
కమ్మవాతెఱవిూఁద గంతు లిడఁగఁ
తే. గాను జవ్వాడ మెట్టియ ల్లదిసి మ్రోయఁ
గమ్మవిలుకాని జాళువాబొమ్మ యనఁగ
మెల్లమెల్లన సింహాద్రివిూఁది కేగెఁ
గన్నెపూఁబోఁడి యగసాలి వన్నెలాడి. 25
ఉ. వాలగు కన్నుదోయి బిగివట్రువగుబ్బలు కాటుచీఁకటిం
జాలమసింగు కొప్పుజిగి సారసము న్నగుమోముఁ గల్గునా
బాలిక కూలి కమ్మకొన బట్టలు నేసెడువాని కిచ్చె హా
సాలెతగాదురా కుసుమసాయకు పట్టపుదంతి యింతియే. 26
ఉ. కుమ్మరివారిబాలిక చకోరవిలోచన ముద్దుగుమ్మ యా
వమ్ములరిక్ రసామలినవస్త్రము చుంగులుజాఱఁ గట్టి తా
గమ్మనిమ్రోఁతతోఁ గరనఖమ్ములభాండము లంగజాస్త్రపా
తమ్మునఁ బ్రోవుదీసె వితతండము గుండియలారవిచ్చఁగన్.
సీ. తళుకుతళుకునుకాంతి బెళుకు కెంపులముంగ
రందమై కెమ్మోవియందుఁ గుల్క
ధగధగద్ధగలచేఁ దనరారుబంగారు
గొలుసులింగపుఁగాయ కొమరుమిగుల
నిగనిగన్నిగలచే నెగడుచెల్వపుగుబ్బ
మేరుమిన్నందున మెలఁగుచుండ
రాజహంసవిలాసరాజితం బగుయాన
మందు మెట్టెలు రెండు సందడింప
తే. సరసదృక్కుల వీటులను గరఁగఁ జూచి
పొందికై నట్టి మోమున భూతిరేఖ
రాజకళ లొప్ప నద్దంకిరాజవీథిఁ
బాలిచె నొకకొమ్మ గాజులముద్దుగుమ్మ. 28

ఉ. శ్రీకరభూషణంబులును సిబ్బెపుగుబ్బలు ముద్దుఁజెక్కులున్
గోకిలవంటిపల్కులునుఁ గొల్చినఁ జేరలఁ గేరుకన్నులున్
బ్రాకటదేహకాంతియును బంగరుబొమ్మకు హెచ్చువచ్చునీ
చాకలివారిజవ్వనికి సాటిగరా రిఁకఁ దొంటిజవ్వనుల్. 29

చ. వడిసెల చేతఁబట్టుకొని వావిరిచక్కనిపైఁట జాఱఁగా
నడుమువడంకఁగాఁబిఱుఁదునాట్యముసేయఁగఁగొప్పవీడఁగా
దుడదుడమంచెయెక్కి నొకదొడ్డమిటారపుఁగమ్మకూఁతురు
దొడదొడ మంచమెక్కినొకదొడ్డమిటారపురెడ్డికూఁతురు.

చ. తొలకరిమించుఁ దీవగతి దోఁపదుకాణముమీఁదనున్న య
య్యలికులవేణితోఁ దములపాకుల బేరము లాడఁబోయి నే
వలచుట కేమి? శంకరునివంటిమహాత్ముఁడు లింగరూపియై
కులుకుమిటారిగబ్బిచనుగుబ్బలసందున నాట్యమాడఁగన్.

ఉ. అంగడివీథిఁ బల్లపుల కాసగ మామిడిపండు లమ్ముచున్
జంగమువారిచిన్నది పిసాళితనంబునఁ జూచెఁబో నిశా
తాంగజబాణకై రవసితాంబుజమత్తచకోరబాల సా
రంగతటిన్నికాయముల రంతులు నేసెడు వాఁడిచూపులన్.

క.నిబ్బరపుగలికిచూపులుజబ్బించుక లేనియొడలుసన్నపునడుము
న్మబ్బుకుఱులుబ్బునగవులు,బిబ్బీలకుఁగాకకలవెపృథివీస్థలిపై.

క.ఆకదురునఁబికరవమున్ ఆకదురునభృఙ్గరవమునాత్మరవంబున్
ఏకీకృతముగనేకుల,నేకులువినవడికెముదిర యేకులముదిరా.

చ. విటకరపీడనాదిపరివేదన కోడి శరీరజన్మహృ,త్పుటమునవ్రాలి
పోవఁగను బోవఁగ బోవఁగ నాభిఁ గాంచి య,చ్చోటఁబటు
దీర్ఘదండహతిఁ జొప్పడువైరమటంచుఁ దెల్పినఁ, దటుకు
నఁ బోక నిల్చినవిధంబున నుండెఁ గుచంబు లింతికిన్. 35

ఉ. వన్నెలగాఁగ రాజిలుగువట్రువకుచ్చిళులందుఁ బొదమల్
సన్నపువారిభంగములసందున నీఁగెడుబాలకూర్మముల్

గన్న తెఱంగుదోఁపఁ గరకంజములఁ ముసుఁగుఁ బిగించి వ్రచ్చున్న ముఖాబ్జయైనడచెఁ జంగున బొందిలిభామగోమునన్.

సీ. బాలేందురేఖసంపద మించి విలసిల్లు
నాసటితళుకులసీటు నూఱుసేయు
భ్రమరికాహారినీలచమరవాలములఁ బోల్
వేణీభగముచాయ వేయుసేయు
దర్పణద్విజరాజధాళధళ్యప్రభ
లవనబింబన్యూర్తి లఱుసేయుఁ
గోటహాటకశైలకుంభికుంభాకృతి
కుచకుంభయుగళంబు కోటిసేయు

తే జఘనసీమకు విలువ లెంచుఁగ వశమె
దీనిసౌందర్యమహిమంబు దేవుఁ డెఱుఁగు
నహహా! యెబ్బంగి సాటిసేయంగవచ్చు
భావజునికొల్వు జంగముభామచెల్వు. 37

మ. విమలాంభోరుహపత్త్రచిత్రములుగాఁ బెంపారునేత్రమ్ములం
గమనీయంబగుకజ్జలం బునిచి రేఖాసౌష్ఠవం బొప్ప నా
గముతోఁ జేసినసిందురంబునుదుటంగాన్పింపఁబయ్యెంటయుఁ
గమునారైకయుదాఁటిపూపచనులొయ్యారంబుఁజూపన్దుకా
ణముపై బొందిలిదోర్తునిల్చెముఖచంద్రన్యూర్తిశోభిల్లఁగన్.

శా. హొచ్చెంబింతయు లేనిహంసనడతోఁ బొల్పొందు లేనవ్వుతో
బచ్చ ల్దాపినకుల్కుముంగరలతో భాగైనకెమ్మోవితో
నచ్చంబైన ముసుంగువెట్టిచెలితో నామాట లే చెప్పుచుఁ
బచ్చెంబో కుచకుంభముల్దలఁగా వామాక్షి తా నీళ్లకున్.

ఉ. హా జలజాక్షి హా కిసలయాధర హా హరిమధ్య హాశర
ద్రాజనిభాస్య హా ప్రమదతంత్రకళానిధి యెందుఁ బోయితే

రాజమహేంద్రవీథిఁ గవిరాజు ననుం గికురించి భర్గకం
రాజితకాలకూటఘటికాంచిత్తమైన యమూసచీఁకటిన్. 40

చ. గొటియలమేఁకపోతులను గొమ్ముపొటేళ్లనుగావుఁగొందువీ
వరయఁగ సందెకాడఁ దగ వత్తు నటంచు భవచ్ఛిరంబుపైఁ
గర మిడి పోయినట్టితిలఘాతకురాలితదీయ....ముల్
పెఱుకఁగలేవు నీవు నొకభీకరమూర్తివె కాళికేశ్వరీ!. 41

ఉ. దుమ్మరివారహూన్యగతితో మెఱుఁగై సరసోచితోల్లస
త్తుమ్మశరాసనక్రియకుఁ బొల్పెసలారి మనోహరంబు నా
పుమ్మసుగంధ్యనంగగృహపుణ్యమునన్ భుజియింపఁగల్గెవా
స్తోష్పతి కెన్నియున్న సరితూఁగినవే యొకశోభనంబుతోన్.

క. ముదివిటులువిధవలంజెలుపదకవితలుమాఱు బాసబాపనవార
ల్చదువనిపండితపర్యులు,కదనాస్థిరవీరవరులుకడిదిపురమునన్

శా. కుల్లాయుంచితిఁ గోకఁజుట్టితి మహాకూర్పాసముందొడ్డితిన్
వెల్లుల్లిం దిలపిష్టముల్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపఁగా
సల్లానంబలిఁ ద్రావితిన్ రుచులుదోసంబంచుఁ బోనాడితిం
దల్లీ! కన్నడరాజ్యలక్ష్మి! దయలేదా నేను శ్రీనాథుఁడన్.

సీ. బొమవింటఁ దొడిగిన పూవిల్లుదొరముల్క
పోల్కిఁ గస్తురిసోఁగబొట్టు దిద్ది
చకచకలీను తారకలతళ్కులువోలె
కొలుకులు నెడల కజ్జలము దీర్చి
పొడువుగుబ్బలిమీఁదఁ బొడము నీరెండ నా
రంగు చందురుకావిపైకఁ దొడిగి
పిఱుఁదుపొక్కిలి యను మెరక పల్లము గప్పఁ
బొలవెల్లువ మించు చేలఁ గట్టి

తే. యంచకొదమలగమి బెదిరించులాగు
నందెచప్పుళ్లు ఘల్లు ఘల్లనుచు మొఱయ

నడుము జవజవలాడఁ గీల్జడ చలింప
వచ్చె ముక్కంటి సేవకు మచ్చుకంటి. 45

చ. సరసుఁడుగాఁడొ జాణ రతిసంపద లేదొ సమృద్ధి రూపమో
మరునిజయించుమోహమసమానమెయిన్నియుఁగల్గిజారవై
తిరిగెద వేల బాల! యతిధీరపు ప్రౌఢవు నీ వెఱుంగవే
నెఱిగృహమేధియఁ బలుకునీచముదోఁచెఁగొఅంతదేసుమీ.

క. సర్వజ్ఞనామధేయము, శర్వునకే రావు సింగజనపాలునకే
యుర్విం జెల్లునుదగ్గొరు, సర్వజ్ఞుండనుటకుక్కసామజమనుటే.

సీ. కవిరాజుకంఠంబుఁ గౌఁగిలించెనుగదా
పురవీథి నెదురొండ పొగడదండ
యాంధ్రనైషధకర్తయంఘ్రియుగ్మంబునఁ
దగిలియుండెనుగదా నిగళయుగము
వీరభద్రారెడ్డివిద్వాంసుముంజేత
వియ్యమందెనుగదా వెదురుగొడియ
సార్వభౌమునిభుజాస్తంభ మెక్కెనుగదా
నగరివాకిటనుండు నల్లగుండు

తే. కృష్ణవేణమ్మ గొనిపోయె నింతఫలము
బిలబిలాఱులు తినిపోయెఁ దిలలుఁ బెసలు
బొడ్డుపల్లెను గొడ్డెజీ మోసపోతి
నెట్లు చెల్లింతుఁ డంకంబు లేదునూర్లు. 48

సీ. కాశికావిశ్వేశుఁ గలిసె వీరారెడ్డి
రత్నాంబరంబు లేరాయఁ డిచ్చు
రంభఁ గూడెఁ దెనుంగురాయరావాహుత్తుండు
కస్తురి కేరాజుఁ బ్రస్తుతింతు
స్వర్గస్థుఁ డయ్యె విసునమంత్రి మతి హేమ
పాత్రాన్న మెవ్వనిపం క్తిఁ గలదు

కైలాసగిరిఁ బండె మైలారువిభుఁ డేగి
దినవెచ్చ మేరాజు తీర్పఁ గలఁడు
తే. భాస్కరుఁడు మున్నె జేవునిపాలి కరిగెఁ
గలియుగంబున నీక నుండఁ గష్ట మనుచు
దివిజకవివరుగుండియల్ దిగ్గు రనఁగ
నరుగుచున్నాఁడు శ్రీనాథుఁ డమరపురికి. 49
సీ. తాటంకయుగధగద్ధగితకాంతిచ్ఛటల్
చెక్కుటద్దములపై జీరువార
నిటలేందుహారినీలకుటిలకుంతలములు
చిన్నారిమోమునై జిందులాడ
బంధురమౌక్తికప్రకటహారావళుల్
గుబ్బపాలిండ్లపై గునిసియాడఁ
గరకంకణకర్వణకర్వణనిక్వణంబులు
పలుమాఱు రాతిపైఁ బరిఢవిల్ల
తే. నోరచూపుల విటచిత్త మూఁగులాడ
బాహుకుశలతఁ జక్కని మోహనాంగి
పాటఁబాడుచుఁ గూర్చుండి పోటిమీఁదఁ
బిండి రుబ్బంగఁ గన్నులపండు వయ్యె. 50
సీ. జగనొబ్బగండాంక సంగ్రామనిశ్శంక
జగతీశ రాయవేశ్యాభుజంగ
అఖలకోటలగొంగ యరిరాయమదభంగ
మే లందు ధరణీశమీనజాల
మూరురాయరగండ ముటియరాజులమిండ
యభివృద్ధిమీఱు చౌహత్తమల్ల
గోవాళఘనగాయ కామినీపంచాల
బ్రహ్మయు శశివంశపరశురామ

తే. దండిబిరుదుల నురతాణిగుండెదిగుల
బళిరయల్లయవేముని పగరమిండ
రమణ మించినమేదిని రాజబిరుద
సంగరాటోప! మాధవయలింగభూప!. 51

సీ. రాజనందనరాజరాజాత్మజులు సాటి
తలఁప నల్లయవేమధరణిపతికి
రాజనందనరాజరాజాత్మజులు సాటి
తలఁప నల్లయవేమధరణిపతికి
రాజనందనరాజరాజాత్మజులు సాటి
తలఁప నల్లయవేమధరణిపతికి
రాజనందనరాజరాజాత్మజులు సాటి
తలఁప నల్లయవేమధరణిపతికి

తే. భావభవభోగసత్కళాభావములను
భావభవభోగసత్కళాభావములను
భావభవభోగసత్కళాభావములను
భావభవభోగసత్కళాభావములను. 52

ఉ. వీరరసాతిరేక! రణవిశ్రుత! వేమనరేంద్ర! నీయశం
బా రభమానతారకరహారవిలాసము నీభుజామహం
బా రభమానతారకరహారవిలాసము నీపరాక్రమం
బా రభమానతారకరహారవిలాసము చిత్ర మారయన్.

క. రసికుఁడు పోవఁడు పల్నా
డెసఁగంగా రంభయైన నేకులె వడుకున్
వసుధేశుఁడైన దున్నును
గునుమాస్త్రుండైన జొన్నకూడే కుడుచున్ 54

ఉ. పుల్లసరోజనేత్ర! యలపూతన చన్నులచేఁదు ద్రావి నా
డల్ల ధవాగ్ని మ్రింగితి నటంచును నిక్కెద వేల తింత్రిణీ

పల్లవయుక్తమా నుడుకుబచ్చలిశాకము జొన్నకూటితో
మెల్లన యొక్కముద్ద దిగమ్రింగుమ! నీపస కాననయ్యెడిన్.

మ. కవితల్ సెప్పినఁ బాడ నేర్చిన వృథాకష్టంబె యీబోగపుం
జవరాండ్రేకద భాగ్యశాలినులు పుంస్త్వంబేల పోపోఁచకా
నవరంగా సొగసిచ్చి మేల్ యువతివేషం బిచ్చి పుట్టింతువే
నెవరుఁ మెచ్చి ధనంబు లిచ్చెదరుగా దే పాపపుండైవమా.

సీ. సొగసుకీర్జడదాన! సోఁగకన్నులదాన!
వజ్రాలవంటి పల్వరుసదాన!
బంగారుజిగిదాన! పటువుగుబ్బలదాన!
నయమైన యొయ్యారి నడలదాన!
తోరంపుఁగటిదాన! తొడలనిగ్గులదాన!
పిడికిటనడఁగు నెన్నడుముదాన!
తళుకుఁజెక్కులదాన! బెళుకుముక్కరదాన!
సింగాణికనుబొమ చెలువుదాన!

తే. మేలిమిపసిండి రవకడియాలదాన!
మించిపోనేల రత్నాలమించుదాన!
తిరిగిచూడవె ముత్యాలసరులదాన!
చేరిమాటాడు చెంగావిచీరదాన!. 57

బుద్ధరాజువారి కన్య.

మ. వనజాతాంబకుఁ డేయు సాయకములన్వారింపఁగారాదునూ
తనబాల్యాధికయౌవనంబు మదికిన్ ధైర్యంబు రానీయ ది
ట్లనుర క్తిన్ మిముబోంట్లకు న్దెలుప నాహా సిగ్గుమైకోదు పా
వనవంశంబు స్వతంత్ర మీయదు సఖీవాంఛ ల్తుద ల్ముట్టునే.

చెన్నపురి: వావిళ్లప్రెస్సున ముద్రితము.—1924.

	ప్రతి 1-కి	రూ.	న.
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	1	50
ఉత్తరరామాయణము, చక్క-నిహారప్ప	...	7	00
కవికంఠోష్ఠి	...	0	25
కవిజనాశ్రయము	...	1	25
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి	...	1	25
కవిరాజమనోరంజనము	...	1	25
కవిజనరంజనము	...	0	75
కళాపూర్ణోదయము, సూరనార్యునిది	...	5	00
డిటో టీకతో	...	6	50
కృష్ణదండకము	...	0	12
కవిగజాంకుశము	...	0	25
కృష్ణరాయవిజయము	...	1	00
కాశీఖండము, శ్రీనాథునిది	...	4	50
క్రీడాభిరామము, శ్రీవల్లభరాయప్రణీతము	...	1	50
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	50
గజేంద్ర మోక్షము, సటీక	...	0	75
గద్యపద్యసంగ్రహము, విద్వాన్ జ. వే. సుబ్రహ్మణ్యశర్మగారిది		1	00
గయోపాఖ్యానము, రామనామాత్యకవి	...	1	00
గయోపాఖ్యానము, ద్విపద (కృష్ణార్జున సంవాదము)గోపమంత్రిది		0	50
గరుడాచలము-యక్షగానము, పెద్దచ్చు	...	0	37
గణికాగుణప్రపర్తనతారావళి	...	0	25
గీతమంజరి, శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహము	...	0	25
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము	...	2	50
చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది	...		అచ్చు
చెన్నపురీవిలాసము	...	0	50
చెన్నబసవపురాణము	...		అచ్చు
ఛందోదర్పణము (అనంతునిఛందస్సు)	...	2	00

	ప్రతి	1-కి	రూ.	స.
జైమినీభారతము	...		3	00
తెనుఁగుసమస్యలు	..		0	25
దసరాపద్యములు	...		0	19
దండకరామాయణము, చక్కనిశైలి	...		4	50
దేశంగురాజుకథ (జంగంకథ)	...		0	50
ధనాభిరామను	...		1	00
ధర్మఖండము స్కాందపురాణాంతర్గతము 1,2భాగములు	...		5	00
ధృవోపాఖ్యానము, సటీక	...		0	75
నరసభూపాలీయము, సటీక (కావ్యాలంకారసంగ్రహము)			4	50
,, 3-వ ఆశ్వాసము, వెల్లాల సదాశివశాస్త్రిగారి వ్యాఖ్య			అచ్చు.	
నలోపాఖ్యానము, సటీక	...		1	00
నాచికేతోపాఖ్యానము, మల్లికార్జునకవి	...		1	00
నిర్వచనోత్తరరామాయణము	...		2	50
నిరంకుశోపాఖ్యానము	...		1	00
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	...		0	37
నీలాసుందరీపరిణయము	...		1	00
నృసింహపురాణము, ఎట్టాప్రగడది	...		3	00
పంచతంత్రము, నారాయణకవిది	...		2	50
డిటో వేంకటనాథరాజకవికృతము	...		2	50
పల్నాటివీరచరిత్రము	...		3	50
ప్రభావతీప్రద్యుమ్నము, పింగళిసూరన	...		3	00
పరమయోగివిలాసము, ద్విపద, తాళ్ళపాక తిరువేంగళనాథుడు			2	50
పారిజాతాపహరణము, చిన్నసైజు	...		1	50
బ్రహ్మోత్తరఖండము	...		3	00

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372 292, ఎన్ప్లనేడ్, చెన్నపురి.